www.kandilinews.com

# కందిలి

న్యూస్.. దారిచూపే దీప శిఖ

శనివారం | 09.05.2026 సంపుటి: 01 | సంచిక: 271 | వెల: రూ. 4 /- TGTEL/25/A 1800



మీ ప్రాంతంలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదా? అధికారుల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా ప్రయోజనం కనిపించడం లేదా? ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారా?.. ఇలాంటి సమస్యలు ఏవైనా సరే.. 'కందిలి' దృష్టికి తీసుకురండి.

70365 45130

నంబరుకు వాట్సాప్ చేసి వివరాలు అందించండి. అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా కథనాలు అందించి, సమస్యల పరిష్కారానికి మా బాధ్యతగా కృషి చేస్తాం.

ఇట్లు.. టీం కందిలి



# గంగకత్వకు.. మహర్దశ!

- కాలువ అధునీకరణ పనులకు ప్రభుత్వం సమ్మతి
- జగ్గారెడ్డి కోరిక మేరకు.. రూ.42కోట్ల విడుదలకు అంగీకారం
- 3వేల ఎకరాలకు గంగకత్వ ద్వారా సాగునీరు
- దశాబ్దాలుగా ఆధునీకరణకు నోచుకోని నిజాం కాలంనాటి గంగకత్వ కాలువ
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో సెక్రటేరియట్లో సమావేశమైన జగ్గారెడ్డి
- గంగకత్వ ఆధునీకరణ పనులకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డితో శంఖుస్థాపన

3 లో



# తార డిగ్రీ కాలేజీలో.. మెగా జాబ్ మేళా విజయవంతం!

- ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన యువతీయువకులు హాజరు
- 1,500 మందికి పైగా వచ్చారని వెల్లడించిన అధికారులు

4 లో

# డప్పు చప్పుళ్లతో వెళ్లి బొట్టు పెట్టి మరీ... మోదీ సభకు రమ్మంటూ!

- వినూత్న రీతిలో ఆహ్వానించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి
- ఈనెల 10న హైదరాబాద్ రానున్న ప్రధాని నరేంద్రమోదీ
- భారీగా జనసమీకరణ చేయడమే లక్ష్యంగా కార్యక్రమం



2 లో





# డప్పు చప్పుళ్లతో వెళ్లి బొట్టు పెట్టి మరీ... మోదీ సభకు రమ్మంటూ!

- **వినూత్న రీతిలో ఆహ్వానించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి**
- **ఈనెల 10న హైదరాబాద్ రానున్న ప్రధాని నరేంద్రమోదీ**
- **భారీగా జనసమీకరణ చేయడమే లక్ష్యంగా కార్యక్రమం**

**కందిలి, పటాన్ చెరు**

భారత ప్రధాని నరేంద్రమోదీ ఈనెల 10న హైదరాబాద్ రానున్నారు. పరేడ్ గ్రౌండ్స్ వేదికగా నిర్వహించనున్న భారీ బహిరంగసభకు ఆయన హాజరుకానున్నారు. తెలంగాణ ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ మొట్టమొదటి సారిగా ఆయన తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర పార్టీ నాయకత్వం భారీగా జనసమీకరణ లక్ష్యంగా పనిచేస్తోంది. ఈ క్రమంలో సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలో ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి స్థానికులను వినూత్న తరహాలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు.

**డప్పు చప్పుళ్లు..**
**బొట్టుపెట్టి మరీ ఆహ్వానం!**

సంగారెడ్డి జిల్లా నుంచి భారీగా జనసమీకరణ లక్ష్యంగా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా తన భర్త, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డితో కలిసి ఆమె వినూత్నంగా ఆహ్వానాలు అందిస్తున్నారు. కేవలం రాజకీయ ప్రచారంగా కాకుండా, ఒక ఇంటి శుభకార్యంలా ప్రతి ఇంటికీ వెళుతున్నారు. డప్పు చప్పుళ్లతో ఆడబిడ్డలకు, డాక్టర్స్, లాయర్స్, పెద్దలకు నుదుటన బొట్టు పెట్టి మరీ బహిరంగ సభకు రావాలని కోరుతున్నారు. ఎంట్రీ పాస్ లు ఇస్తూ, సాదరంగా సభకు ఆహ్వానిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ నాయకులు బలరాం, పద్మావతి, తదితరులు ఉన్నారు.

**రాజకీయాలకతీతంగా**
**సభకు రండి!**

"తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది. దేశ ప్రధాని మన రాష్టానికి వస్తున్న వేళ, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నదే మా సంకల్పం. ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 10న హైదరాబాద్ వస్తున్నారు. ఆ రోజున సుమారు రూ.8వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా పరిధిలో రూ.2,360 కోట్లతో జహీరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి శంకుస్థాపన చేయనున్నారు. అందుకే ప్రతి ఒక్కరినీ గౌరవంగా బొట్టు పెట్టి పిలుస్తున్నాం. భారీ సంఖ్యలో హాజరై, ఈ సభను విజయవంతం చేయాలని కోరుతున్నామ"ని ఎమ్మెల్సీ అంజిరెడ్డి స్పష్టం చేశారు.







# గంగకత్వకు... మహర్దశ!

- కాలువ అధునీకరణ పనులకు ప్రభుత్వం సమ్మతి
- జగ్గారెడ్డి కోరిక మేరకు.. రూ.42కోట్ల విడుదలకు అంగీకారం
- 3వేల ఎకరాలకు గంగకత్వ ద్వారా సాగునీరు
- దశాబ్దాలుగా ఆధునీకరణకు నోచుకోని నిజాం కాలంనాటి గంగకత్వ కాలువ
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో సెక్రటేరియట్లో సమావేశమైన జగ్గారెడ్డి
- గంగకత్వ ఆధునీకరణ పనులకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డితో శంఖుస్థాపన

**కందిలి, సంగారెడ్డి**

సదాశివపేట మండలం సూరారం గ్రామం నుంచి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగకత్వ కాలువ ఆధునీకరణకు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది.నిజాం కాలంలో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మతులకు నోచుకోలేదు.దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్నా, నిధులు మంజూరు కాలేదు. దీంతో ఆయకట్టు రైతులకు సాగునీరు అందని పరిస్థితి. ఈ క్రమంలో గంగకత్వ ఆయకట్టు రైతులు,స్థానిక నేతల కోరిక మేరకు జగ్గారెడ్డి రెండు నెలల క్రితం నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆధునీకరణ పనుల కోసం వెంటనే కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

### రూ.42కోట్లతో ప్రతిపాదనలు.. తాజాగా ఆమోదం!


కాలువ ఆధునీకరణ పనులకోసం నీటి పారుదల శాఖ అధికారులు రూ.42 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. ప్రభుత్వానికి పంపారు. ఆ ప్రతిపాదనలకు ప్రభుత్వం తాజాగా ఆమోదం తెలిపింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారులతో సెక్రటేరియట్ లో జగ్గారెడ్డి సమావేశమయ్యారు. గంగకత్వ కాలువకు చేపట్టబోయే ఆధునీకరణ పనులపై ఈ సమావేశంలో చర్చించారు.

### ఆధునీకరణ పనులు ఇలా!

గంగకత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామంలో ప్రారంభమవుతుంది. 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు పారుతుంది. సుమారు 15 కిలో మీటర్ల పొడవునా ఇది విస్తరించి ఉంది. గంగకత్వ కాలువకు 33 చెరువులకు సంబంధించిన ఫీడర్ చానల్స్ ఉన్నాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా కాలువకు లైనింగ్ పనులు చేపడతారు.కాలువపైన అవసరం ఉన్న చోట కొత్త బ్రిడ్జిల నిర్మాణంతో పాటు పాత వాటికి మరమ్మతులు చేస్తారు. దీనితో పాటు కాలువ పొడవునా తూములకు రిపేర్లు చేస్తారు. ఈ కాలువ పనులు పూర్తయితే 3వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చు.

### సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా... పనులకు శంకుస్థాపన!

సీఎం రేవంత్ రెడ్డి త్వరలో సంగారెడ్డికి రానున్నారు. ఈ నేపథ్యంలో గంగకత్వ పనులకు సైతం సీఎం రేవంత్ రెడ్డితో శంకుస్థాపన చేయించేందుకు జగ్గారెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు త్వరితగతిన ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గంగకత్వ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని జగ్గారెడ్డి అధికారులకు వివరించారు.







# తార డిగ్రీ కాలేజీలో.. మెగా జాబ్ మేళా విజయవంతం!





- ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన యువతీయువకులు హాజరు
- 1,500 మందికి పైగా వచ్చారని వెల్లడించిన అధికారులు
- 60 ప్రముఖ సంస్థలు పాల్గొని ఇంటర్వ్యూల నిర్వహణ
- ఎంపికైన వారికి యువజన, క్రీడల వారోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా నియామక పత్రాల అందజేత

కందిలి, సంగారెడ్డి

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన మెగా జాబ్ మేళాను శుక్రవారం సంగారెడ్డి జిల్లా తార డిగ్రీ కళాశాలలో విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి అఖిలేష్ రెడ్డి తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రైవేట్ రంగ సంస్థలతో అనుసంధానం చేయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ జాబ్ మేళాకు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట జిల్లాల నుంచి సుమారు 1,500 మంది యువతీ యువకులు హాజరయ్యారని ఆయన వివరించారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్ సెక్టార్ తదితర రంగాలకు చెందిన సుమారు 60 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి. అభ్యర్థులకు ఇంటర్వ్యూలు, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాయి. అర్హత సాధించిన అభ్యర్థులకు సంబంధిత కంపెనీలు యువజన, క్రీడల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో నియామక ఉత్తర్వులు అందజేయనున్నట్లు తెలిపారు.





Printed by SAKETH PUBLICATIONS, Published by Surkanti Rajender Reddy on behalf of Surkanti Rajender Reddy. Printed at Sangareddy and Published at H.No. 5-8-134/8, Plot No.75, Chanakyapuri Colony, Near St.Anthony School, Sangareddy, Telangana- 502001, Editor: Surkanti Rajender Reddy, RNI. NO. TGTEL/25/A 1800. Ph.7036545130. Emai id: Kandilinews@gmail.com